# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

బుధవారం 10 జనవరి 2024 9 పేజీలు


## సదరం సర్టిఫికెట్ల జారీలో అలస్యం లేకుండా చూడాలి

● జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



(వివరాలు 2లో)



## బీజెపి ముచ్చటగా మూడోసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తధ్యం

– మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్

– బండిని బంపర్ మెజారిటీతో గెలిపించండి

– తెలంగాణలో 10కి పైగా ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంటాము

సూర్య కరీంనగర్ ప్రతినిధి

రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి కేంద్రంలో ముచ్చటగా మూడోసారి మోదీ ప్రభుత్వం ఏర్పాటు కాబోతోందని మధ్య ప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. కరీంనగర్ విచ్చేసిన శివరాజ్ సింగ్ చౌహాన్ స్థానిక హెూటల్ లో జరిగిన బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశానికి హాజరయ్యారు. ఈ సంధ ర్భంగా ఆయన (మిగతా 2లో)





## సిరిసిల్ల పాలిస్టర్ వస్త్ర పరిశ్రమ బంద్

– ఈనెల 15 నుండి బందు చేయడానికి నిర్ణయం

– దేశవ్యాప్త సంక్షోభమే కారణం

– వీధిన పడనున్న కార్మిక కుటుంబాలు

– ప్రభుత్వ ఆర్డర్లపై కొరవడిన స్పష్టత

సూర్య రాజన్న సిరిసిల్ల.

సిరిసిల్ల పాలిస్టర్ వస్త్ర పరిశ్రమను ఈ నెల 15 నుండి నిరవధకంగా బంద్ చేసేందుకు పరిశ్రమ నిర్ణయించింది. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని పాలిస్టర్ అసోసియేషన్ సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశం అనంతరం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు మండల సత్యం తెలిపారు. దేశవ్యాప్తంగా వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభంతో పాటు కొత్త ఆర్డర్లు లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకోక తప్పడం లేదన్నారు. ఇప్పటికే లక్షలాది మీటర్ల వస్త్రం (మిగతా 2లో)



## మెట్ పల్లి పట్టణ శివారులో ఆయిల్ ట్యాంకర్ బోల్తా

● తప్పిన పెను ప్రమాదం

● ట్రాఫిక్ దారి మళ్లించిన పోలీసులు

● సాయంత్రం వరకు అదుపులోకి రాని మంటలు

సూర్య, మెట్ పల్లి టౌన్

మెట్‌పల్లి పట్టణ శివారులోని వెంకట్రావు పేట వద్ద 63వ జాతీయ రహదారిపై పెట్రోల్ ట్యాంకర్ అదుపు తప్పి బోల్తా పడి మంటలు చెలరేగిన సంఘటన చోటు చేసుకున్నది. స్థానికులు, ఫైర్ ఆఫీసర్ మల్లికార్జున్ కథనం ప్రకారం హైదరాబాద్ మేడ్చల్ నుండి డీజిల్, పెట్రోల్ తో ట్యాంకర్ (మిగతా 2లో)





## నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ కార్యాలయంలో సోదాలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి - గోదావరిఖని

కరీంనగర్ జిల్లా ఎల్ఎండిలోని ఇరిగేషన్ కార్యాలయం లో, పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసిలోని ఎస్ఈ కార్యాలయంలో విజిలెన్స్ ఎస్పీ, అదనపు ఎస్పీ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం రికార్డులు పరిశీలిస్తున్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగుపాటుపై ఇరిగేషన్ కార్యాలయాల్లో విజిలెన్స్ అధికారులు రికార్డుల తనిఖీ నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయని ఆరోణలపై తనిఖీలు నిర్వహించారు. (మిగతా 2లో)



## సంక్రాంతి పండగకు 1195 అదనపు బస్సులు

సూర్య కరీంనగర్ ప్రతినిధి



సంక్రాంతి పండగను పురస్కరించుకొని ప్రయాణీకుల సౌకర్యార్థం తేది: 10.01.2024 నుండి 22.01.2024 వరకు జూబ్లీ బస్ స్టేషన్ నుండి కరీంనగర్ కు, తిరుగు ప్రయాణములో కరీంనగర్ నుండి జూబ్లీ బస్ స్టేషన్ కు 1195 అదనపు బస్సులు నడుపుటకు ఏర్పాటు చేయడ మైనదని కరీంనగర్ రీజియన్ రీజనల్ మేనేజర్ ఎన్. సుచరిత తెలిపారు.ఇట్టి అదనపు బస్సులకు ఎలాంటి అదనపు ఛార్జీలు లేవు. కావున ప్రయాణీకులు ఇట్టి అదనపు బస్సులు సద్వినియోగము చేసుకొని తమ సీటును ముందస్తుగా రిజర్వేషన్ చేసుకొని తమ ప్రయాణమును సుఖవంతము చేసుకోగలరని కోరారు. ముందస్తు రిజర్వేషన్ కొరకై వెబ్సైట్ www.tsrtconline.in ను చూడండని తెలిపారు.

# సిరిసిల్ల పాలిస్టర్ వస్త్ర పరిశ్రమ బంద్

*(మొదటి పేజీ తరువాయి)*

గోడౌన్ లలో పేరుకుపోయిందని, కొత్తగా దారాన్ని కొని వస్త్రోత్పత్తిని కొనసాగించే పరిస్థితిలో పాలిస్టర్ యజమానులు లేరని ఆయన వెల్లడించారు. గతంలో ఉత్పత్తి చేసిన వస్త్రం తాలూకు బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం వద్ద నుండి రాకపోవడంతో కొత్త పెట్టుబడులు పెట్టలేకపోతున్నామని ఆయన తెలిపారు.

**-వీధిన పడనున్న నేత కార్మికులు**

సిరిసిల్ల పాలిస్టర్ వస్త్ర పరిశ్రమ బంధు నిర్ణయంతో వేలాదిమంది నేత కార్మికులు ఉపాధి లేక రోడ్డున పడనున్నారు. ఇప్పటికే బతకమ్మ చీరల ఆర్డర్ ముగిసినప్పటినుండి సిరిసిల్లలో పవర్లూమ్ పరిశ్రమ మందకొడిగా కొనసాగుతోంది.పరిశ్రమలో చేతినిండా పని లేక కార్మికులు చాలినంత ఉపాధిని పొందలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో వస్త్ర పరిశ్రమలో సంక్షోభం పేరుతో పాలిస్టర్ యజమానులు తీసుకున్న నిర్ణయం పరిశ్రమపై ఆధారపడి బతుకుతున్న నేత కార్మికుల జీవితాలను తీవ్రంగా ప్రభావం చేయనుంది. రోజువారి వేతనాలతో పనిచేసే నేత కార్మికులు పరిశ్రమ బంద్ అయితే ఉపాధి లేక వీధిన పడనున్నారు.



**- ప్రభుత్వ ఆర్డర్లపై కొరవడిన స్పష్టత**

రాష్ట్ర ప్రభుత్వం తరఫున సిరిసిల్ల పవరలూమ్ పరిశ్రమకు అందించే ఆర్డర్లు యధావిధిగా కొనసాగుతాయని అధికారులు ప్రకటించినప్పటికీ ఆర్డర్ల విషయంలో సందిగ్ధత కొనసాగుతోంది. ప్రభుత్వం నుంచి తమకు ఏ ఆర్డర్లు అందలేదని పరిశ్రమల యజమానులు తెలిపారు. మరోవైపు కేవలం 600 లోపు మర మగ్గాలు నడిచే టెక్స్టైల్ పార్కుకు, 25 వేలకు పైగా మరమగ్గలు నడిచే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు సమానంగా ఆర్డర్లు ఇస్తామని అధికారులు చెప్పడం పట్ల కూడా సిరిసిల్ల పట్టణ పాలిస్టర్ వస్త్ర పరిశ్రమ యజమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలు రాకుంటే పరిశ్రమలు నడపలేమని యజమానులు స్పష్టం చేస్తున్నారు .

# బీజేపీ ముచ్చటగా మూడోసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తథ్యం

*(మొదటి పేజీ తరువాయి)*

మాట్లాడుతూ బండి సంజయ్ లాంటి పోరాట యోధుడిని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో ఎంపీగా గెలిపించాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 14 శాతం పైగా ఓట్లు వచ్చాయని, ఒక్క సీటు నుండి 8 ఎమ్మెల్యే సీట్లను గెలిపించారని పేర్కొన్న శివరాజ్ సింగ్ చౌహాన్ పార్లమెంట్ ఎన్నికల్లో 10కిపైగా ఎంపీ సీట్లను గెలిపించి బీజేపీ సత్తా చాటాలని కోరారు. సంకల్పముంటే సాధించడం పెద్ద కష్టమేమీ కాదనే విషయాన్ని గుర్తుంచుకుని ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. భారతదేశాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు నరేంద్రమోదీ అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు. ఆర్థిక ప్రగతిలో ప్రపంచంలోనే భారత్ 5వ స్థానానికి చేర్చారు. త్వరలోనే అగ్రభాగాన నిలిపి భారత్ ను విశ్వగురుగా మార్చబోతున్నారని అన్నారు.ఈనెల 22న ఈ దేశమంతా రామమయం కాబోతోంది. దివ్యమైన భవ్యమైన రామమందిరాన్ని పున: ప్రతిష్ట చేసుకోబోతున్నాం. ఈ మహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు.ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, ఆరెపల్లి మోహన్, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల పార్టీ అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ, దూది శ్రీకాంత్ రెడ్డితోపాటు రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి, జిల్లా ఇంఛార్జీలు మీసాల చంద్రయ్య, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ కార్యాలయంలో సోదాలు

**సూర్య-గోదావరిఖని:**

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి, అక్రమాలు జరగాయంటూ వెల్లువెత్తుతున్న ఆరోపణల నేపథ్యంలో జ్యూడీషియల్? విచారణకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ క్రమంలో మంగళవారం విజిలెన్స్? అండ్? ఎన్?ఫోర్స్?మెంట్? అధికారులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నీటిపారుదల శాఖ కు సంబంధించిన కార్యాలయాల్లో విస్తృతంగా సోదాలు నిర్వహిస్తున్నారు. తాజాగా ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. మొత్తం 12 చోట్ల సోదాలు జరుగుతుండగా మేడిగడ్డ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యాలయం ఇక్కడి ఎన్టీపిసి ఏరియాలో ఉండడంతో విజిలెన్స్ అధికారులు స్థానికంగా ఉన్న నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ కార్యాలయంలో కూడ సోదాలు చేపడుతున్నారు. మేడిగడ్డ కుంగుబాటుకు గల కారణాలు.. ఇతర అంశాల పై విజిలెన్స్ అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖలో గోప్యత, రహస్య జీవో లపై ఆరా తీస్తున్న అధికారులు కార్యాలయాల్లోని రికార్డులను, విలువైన పత్రాలను పరిశీలించి, స్వాధీనం చేసుకున్నారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.4600 కోట్లు ఖర్చు చేసినట్లు సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఒక పిల్లర్ 1.2 మీటర్లు కుంగిందని.. మరో మూడు పిల్లర్లపై ఆ ప్రభావం పడిందని పరిశీలన చేసిన తర్వాత ఆయన వెల్లడించారు. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగడంపై జరుగుతున్న విచారణలో తప్పు చేసినట్లుగా తేలిన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ క్రమంలో విజిలెన్స్ విచారణ చేపట్టడం ఆసక్తికర పరిణామంగా మారింది.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని ప్రజావాణికి కదిలిన కార్మికులు

**-ఎస్ సి కె ఎస్ (సి ఐ టి యు) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దూలం శ్రీనివాస్, బల్లూరి మధు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం (సిఐటియు) పిలుపులో భాగంగా హైదరాబాద్ లోని ప్రజావాణిలో సింగరేణి లోని 11 డివిజన్ లోని కాంట్రాక్టు కార్మికులు వ్యక్తిగత దరఖాస్తులు పెట్టడానికి కదిలారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కనీసవేతనాల జీవోలను విడుదల చేసి సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ వాటిని గెజిట్ చేయకుండా కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల కాంట్రాక్టు కార్మికులు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు లేక ఇచ్చిన జీవోలు అమలు కాక కుటుంబాలను పోషించుకోలేక సతమతమవుతున్నారు. కనీసం ఈ ప్రభుత్వమైనా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 22ను గెజిట్ చేయాలని కాంట్రాక్టు కార్మికులు ప్రజావాణిలో వ్యక్తిగత దరఖాస్తులను చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర హైకోర్టు సైతం కనీస వేతనాల జీవోలను అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసిన, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. కార్మికులు ఎంతో నమ్మకంతో గత ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టిందన్నారు. ప్రభుత్వం దానిని గుర్తించి, కార్మికుల వేతనాలు పెంచాలని కాంట్రాక్టు కార్మిక సంఘం (సిఐటియు) తరపున కోరారు.

# మెట్ పల్లి డిపోలో వనభోజనాలు

**సూర్య, మెట్ పల్లి**

పట్టణంలోని బస్ డిపోలో సిబ్బందికి వనభోజనాలు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ వేదవతి తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రతి డిపో పరిధిలో వనభోజనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నమని.ఈ వనభోజనాల కార్యక్రమం లో డిపోలోని డ్రైవర్లు, కండక్టర్లు మరియు మెకానికులు అందరూ కలిసి ఆటపాటలతో ఆనందంగా గడిపారు. అనంతరం అందరు కలిసి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమం సిబ్బందిలో మరింత పనిచేసే ఉత్సాహాన్ని నింపుతుందని వేదవతి అన్నారు.



## మెట్ పల్లి పట్టణ శివారులో ఆయిల్ ట్యాంకర్ బోల్తా

*(మొదటి పేజీ తరువాయి)*

మల్లాపూర్ మండలం రాఘవపేట పెట్రోల్ పంపుకు బయలుదేరింది. మంగళవారం ఉదయం ఐదు గంటల సమయం లో మెట్ పల్లి మండల అనుబంధ గ్రామం వెంకట్రావ్ పేట్ శివారు కు చేరుకున్న ట్యాంకర్ డ్రైవర్ నిద్ర మత్తులో రోడ్డును గుర్తించక పోవడం తో అదుపు తప్పి బోల్తా కొట్టింది. వెంటనే పెద్ద ఎత్తున మంటలు చెలరేగడం తో స్థానికులు కొందరు గమనించి డ్రైవర్ ను ట్యాంకర్ నుండి బయటకు తెచ్చి ఫైర్ స్టేషన్ కు, పోలీసులకు సమాచారం అందించారు. ట్యాంకర్ లో 17వేల మీటర్ల డీజిల్, ఐదు వేల లీటర్ల పెట్రోల్ ఉన్నట్లు తెలిసింది. అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడానికి ప్రయత్నం చేశారు. కానీ ట్యాంకర్ లో డీజిల్, పెట్రోల్ ఉండటం వల్ల సాయంత్రం ఆయిన మంటలు చెలరేగుతూనే ఉన్నాయి.ట్యాంకర్ పేలితే భారీ ప్రమాదం సంభవించే అవకాశం ఉండడం తో పోలీసులు కోరుట్ల నుండి నిజామాబాదు వైపు వెళు న్న భారీ వాహనాలను డిపో నుండి గోధుర్, ఇబ్రహీంపట్నం, మెడిపెల్లి మీదుగా ట్రాఫిక్ దారి మళ్లించినట్లు సిఐ లక్ష్మీనారాయణ తెలిపారు. సంఘటన స్థలానికి చేరువలో పెట్రోల్ బంక్, దాని పక్కనే బాలికల గురుకుల పాఠశాల ఉంది, కానీ అధికారులు చేపట్టిన రక్షణ చర్యలతో భారీ ప్రమాదాన్ని నివరించారు. సంఘటన స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తో పాటు డి ఎస్పీ రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ సందర్శించి పలు సూచనలు చేశారు.మెట్ పల్లి, జగిత్యాల ఫైర్ వాహనాలు మంటలను అదుపులోకి తేవడానికి ప్రయత్నం చేస్తుండగా ఎలాంటి ప్రాణ నష్టం ఇతర ఆస్తి నష్టం జరగక పోవడం తో ప్రజలు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## సదరం సర్టిఫికెట్ల జారీలో అలస్యం లేకుండా చూడాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సదరం సర్టిఫికెట్ల జారీలో అలస్యం జరగకుండ చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా ప్రభుత్వ ప్రధాన అసుపత్రిలో నిర్వహించిన సదరం శిబిరాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో శారీరక, మానసిక, కంటి సమస్యలతో పాటు ఇతర లోపాలతో బాధపడే వికలాంగులకు వారి లోపాన్ని నిర్ధారిస్తూ జారీ చేసే సర్టిఫికెట్ ల జారీలో ఎటువంటి అలస్యం జరగకుండా చూడాలని అన్నారు. ఇప్పటి వరకు సదరం క్యాంపుకు హజరై సర్టిఫికెట్లు అందని వారికి, రెన్యూవల్ సర్టిఫికెట్ల జారి మొదలైన వాటిని వెంటనే జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇకపై జరిగే సదరం క్యాంపును 150 మంది వికలాంగుల కొరకు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని, ఆదేవిధంగా క్యాంపుకు హజరైన వారికి ఇబ్బందులు కలుగకుండా కనీస మౌళిక వసతులను కల్పించాలని సూచించారు. అనంతరం క్యాంపును, రికార్డులను కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ జి. వీరారెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటీ మంత్రి శ్రీధర్ బాబును మర్యాద పూర్వకంగా కలిసిన పిసిసి మెంబర్

**సూర్య, వీణవంక**



రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును హైదరాబాద్ సచివాలయంలోని తన ఛాంబర్ లో వీణవంక మండలం బ్రహ్మణపల్లి గ్రామానికి చెందిన మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## శుద్ధ జల కేంద్రం ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**సూర్య జగిత్యాల**

స్వచ్ఛమైన త్రాగునీటితో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ అన్నారు.జగిత్యాల పట్టణంలోని శివవీధి ఆర్య వైశ్యసేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శుద్ధజల కేంద్రం మంగళవారం ప్రారంభించారు. శివ వీధిలో ప్రజలకు మంచి త్రాగునీటిని అందించేందుకు ఆర్య వైశ్య సేవా సంఘం నాయకులు మంచి సంకల్పంతో ఏర్పాటు చేయడం శుభపరిణామామని చైర్మన్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ%శీ% గౌరవ అధ్యక్షులు వుటూరి శ్రీనాథ్ కౌన్సిలర్లు కప్పల శ్రీకాంత్, బొద్ల జగదీశ్వర్, సంఘం అధ్యక్షులు వుటూరి మహేష్, గౌరవ సలహాదారు బాశెట్టి జ్ఞాన ప్రకాష్,ప్రధాన కార్యదర్శి సామ సునీల్ కుమార్, ట్రెజరరీ ఎన్నాకుల శ్రీనివాస్,మహిళలు పాల్గొన్నారు.



# వైభవంగా అల్ఫోర్స్ సంక్రాంతి ఉత్సవ్- 2024

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పండుగలు ఆనందాన్ని పంచుతాయని, ప్రేమ అప్యాయతలకు నిలయమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో చూడచక్కగా వెల్లివిరిసే విధంగా ఏర్పాటుచేసినటువంటి "అల్ఫోర్స్ సంక్రాంతి ఉత్సవ్-2024" కు ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ మహావిష్ణువు, గౌరీ మాత విగ్రహాలకు పూజ చేసి వేడుకలను ప్రారంభించారు. పూజకు ముందు వారు జ్యోతిప్రజ్వలన చేసి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి సిరిసంపదలను తెచ్చిపెట్టే పండుగని మరియు పల్లె వాతావరణాన్ని పరిరక్షించే సందేశాన్ని అందజేయచ్చునని, పండుగల విశిష్టతను వ్యాపింపచేసిన వారమవుతామని చెప్పారు. సంక్రాంతి పల్లెల్లోనే కాకుండా విదేశాల్లో సైతం చాలా గొప్పగా భేదభావాలను పక్కన పెట్టి ప్రేమ ఆప్యాయతలను పంచుకుంటూ, వాయనాలు ఇచ్చుకుంటూ, మధురానుభూతిని ఆశ్వాదిస్తారని చెప్పారు. విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక, వివిధ పండుగలను తెలుపబడే కార్యక్రమాలను విశేషంగా చేపడుతున్నామని తెలుపుతూ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతి పర్వదినాన్ని పురస్కరించుకొని విశేషంగా పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపటుతున్నామని చెప్పారు. అందులో భాగంగానే నేడు పాఠశాలలో వివిధ ఆకర్షనీయమైన రంగుల దుస్తుల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగినదని వారు చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి డూ..డూ... బసవన్న, ముత్యమంత ముగ్గు, సంక్రాంతి వచ్చిందే తుమ్మెద..... నృత్యాలు చాలా ఆకర్శించాయి. ప్రత్యకంగా విద్యార్థులు చేపట్టిన సంక్రాంతి వైభవం అనే నాటాకాన్ని ఆలోచింపచేసింది. ఈ కార్యక్రమంలో సుమారు 100 వందల మంది విద్యార్థులు వివిధ రంగురంగుల, సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పండుగల వాతావర్ణాన్ని రెట్టింపుచేసారు. పల్లె వాతావర్ణం కన్నులకు కట్టేవిధంగా ఏర్పాటు చేసినటువంటి పొలం, పిండి వంటల తయారీ, నారు వేయడం, గంగిరెద్దుల ఆటలు, బసవన్న చేష్టలు అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## 3వ సౌత్ జోన్ షూటింగ్బాల్ ఛాంపియన్షిప్లకు ఎంపికైన అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనానెక్స్ట్, విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్స్ట్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 3వ సౌత్ జోన్ షూటింగా బాల్ చాంపియన్ షిప్ కు మహబూబాబాద్ జిల్లాలో నిర్వహింపబడిన రాష్ట్ర స్థాయి షూటింగ్బాల్ ఎంపిక పోటీల్లో పాఠశాలకు చెందిన సిహెచ్.అషిష్, 9వ తరగతి, శ్రీనాయన్ బాలాజీ, 9వ తరగతి , వి.సాత్విక, 10వ తరగతి ఉత్తమ ప్రదర్శన కనబర్చడమే కాకుండా ఈ నెలలో విజయవాడలో నిర్వహింపబడే 3వ సౌత్ జోన్ షూటింగ్బాల్ పోటీలకు ఎంపికైనారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిఎస్ సెట్ పరీక్షలో అర్హత సాధించిన శ్రీ చైతన్య అధ్యాపకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణం మంకమ్మతోట లోని శ్రీ చైతన్య డిగ్రీ, పి.జీ. కళాశాలకు చెందిన ముగ్గురు అధ్యాపకులు, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన టి. ఎస్. సెట్ పరీక్షలో అర్హత సాదించారని కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమర్థ వంతమైన భోదన అనేది నిరంతర అభ్యసన ద్వారా మాత్రమే సాధ్యమని, ఆ దిశగా కృషి చేస్తున్న తమ కళాశాల అధ్యాపకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా ఎల్ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్. కృష్ణరెడ్డి కంప్యూటర్ శాస్త విభాగంలో, జంతు శాస్త్ర విభాగధిపతి జి.యాకాంబ్రం జీవశాస్త్రం లో, తెలుగు అధ్యాపకుడు కె.వెంకటేష్ తెలుగు భాష విభాగంలో అర్హత సాదించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని అక్షింతల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**



శ్రీరామ తీర్థ ట్రస్ట్ అయోధ్య నుండి వచ్చిన శ్రీ రాములవారి అక్షింతలు పట్టణంలో మంగళవారం పలు వీధుల్లో ఇంటింటికి, కార్యాలయాలకు వెళ్లి రామభక్తులు పంపిణీ చేశారు. పట్టణంలోని బండ అంకుస్ వాడ, వరంగల్ రోడ్, పోలీస్ స్టేషన్ లలో పట్టణ సిఐ బోల్లం రమేష్, ఎస్ఐ ఎల్. రాజు, పలువురు పోలీసులకు రామన్న అక్షింతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, ప్రధాన కార్యదర్శి వొడ్నాల విజయ్, తుర్పాటి రాజు, పోతుల సంజీవ్, తిప్పబత్తిని రాజు, కొలిపాక వెంకటేష్, ఆవుల సదయ్య, కుసుమ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణం బుట్టి రామ్ కాలనీ అయోధ్య రామ్ కి జై.. జై శ్రీరామ్ నామ స్మరతో మారుమోగాయి. అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు, శ్రీరామ చిత్రపటాలు ,కరపత్రాల కు స్థానికశ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీ మహిళల మంగళహారతుల తో రామ భక్తుల కీర్తనాలతో కాలనీలోని పలు ప్రాంతాల మీదుగా అక్షింతలతో శోభాయాత్ర , ఇంటింటికి అయోధ్య రాముడి అక్షింతలపంపిణీ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న కటకం లోకేష్ మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిరం నిర్మాణం అనేది హిందువుల చిరకాల స్వప్నమన్నారు. నేడు ఆ కళ నెరవేరే సమయం ఆసన్నమైందన్నారు. ఇట్టి మందిర నిర్మాణం కోసం 500 ఏళ్లుగా ఎన్నో పోరాటాలు, త్యాగాలు జరిగాయని, అయోధ్యలో ఈనెల 22న భవ్య రామ మందిరం ప్రారంభమవుతుందని తెలిపారు., ప్రాణ ప్రతిష్టతో అయోధ్య రాముడు కొలువుతీరుతున్న ఆరోజును ప్రతి హిందూవుపండుగలనిర్వహించుకోవాలని అయన ఆకాంక్షించారు. ముఖ్యంగా అక్షింతలను దేవుని పూజా మందిరంలో పెట్టుకోని ,. మన ఇంట్లో తయారు చేసుకొన్న అక్షతలకు అయోధ్య నుండి వచ్చిన వాటిని కలుపుకొని శుభకార్యాలకు వినియోగించుకోవాలని సూచించారు. అలాగేజనవరి 22 అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ట రోజున ఇంటి ముందు కనీసం 5 దీపాలు వెలిగించాలని అయన ఈ సందర్భంగా కోరారు. ఇట్టి కార్యక్రమంలో వంశీ,ప్రేమ్,మహేష్,సందీప్,సంతోష్,యుగేందర్ అయ్యగారు,కమల్, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా గ్రంధాలయ సంస్థ ఇంచార్జి పర్సన్ గా భాద్యతలు స్వీకారం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా గ్రంధాలయ సంస్థ ఇంచార్జి పర్సన్ గా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ప్రఫుల్ దేశాయ్ భాద్యతలు స్వీకారించారు. మంగళవారం రోజున జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యాలయ ంలో గ్రంధాయం ఇంచార్జి పర్సన్ గా భాద్యతలు స్వీకరించిన అనం తరం ఆయన లైబ్రరీలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులతో మాట్లా డుతూ లైబ్రరీ లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు

## మంత్రి పొన్నం ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయంలో హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సొల్లు బాబు మర్యాదపూర్వకంగా కలిసి మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి ఎస్.వై థామస్, కళాధర్ రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## హుజురాబాద్ ఎంవిఐ సిరాజ్ రహమాన్ పెద్దపల్లికి బదిలీ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా డిప్టేషన్ పై గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్న ఎండి. సిరాజ్ ఉర్ రహమాన్ మాతృ స్థానమైన పెద్దపల్లికి బదిలీ అయ్యారు. హుజురాబాద్ ఎంవిఐ గా పని చేస్తున్న ఈశ్వర్ సింగ్ ఠాకూర్ ను డిప్టేషన్ పై హుస్నాబాద్ కు పంపించగా తిరిగి అతడిని హుజురాబాద్ కు రిపోర్టు చేయాలని అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

**సిరాజ్ రెహమాన్ కు ఘనంగా సన్మానం.....**

హుజురాబాద్ ఎంవిఐ గా డిప్టేషన్ పై గత మూడు సంవత్సరాలుగా పనిచేసిన ఎండి. సిరాజ్ ఉర్ రహమాన్ ను మంగళవారం వివిధ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ ఎంవిఐగా పనిచేసిన సిరాజ్ రహమాన్ విశేష కృషి చేశారని, దళిత బంధు పథకంలో వేలాది మందికి వాహనాల రిజిస్ట్రేషన్లు నిర్వహించారని అన్నారు. అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉంటూ మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఆయన బదిలీపై వెళ్తున్నందున ఈ ప్రాంతంలోని ప్రజలకు తీవ్ర లోటు అని వారన్నారు. సిరాజ్ కు సన్మానం చేసిన వారిలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోరం సంజీవరెడ్డి, మండల అధ్యక్షులు బద్దుల రాజ్ కుమార్ యాదవ్, వెంకటేశ్వర్లు, మాడిశెట్టి ప్రసాద్, రవీందర్ రెడ్డి, కోటేశ్వర్, గోపాల్, ఇన్సూరెన్స్ ఏజెంట్ల సంఘం నాయకులు ఉప్పు శ్రీనివాస్ యాదవ్, రవీందర్, హెూంగార్డు శ్రీకాంత్, రామ్ రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.



## బేతిగల్ చర్చికి ఆర్థిక సాయం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చర్చికి మంచిర్యాల జిల్లా లక్షెటిపేట కు చెందిన గొట్టే గోపా అనే మహిళ రూ.10 వేల ఆర్థిక సహాయంను పాస్టర్ ఎస్. రత్నం కు అందించారు. గోపా తల్లి గారి గ్రామమైన బేతిగల్ లో తల్లి కీ.శే. గొట్టే నీలమ్మ జ్ఞాపకార్థం సాయం అందించినట్లు ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో మరింత ఆర్థిక సహాయం అందిస్తానని పేర్కొన్నారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆమెను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గొట్టే సుధాకర్, గొట్టే నందయ్య, పాస్టర్ ఎస్. రత్నం, జివస్ గౌతంకృష్ణ, గొట్టే రాకేష్, శ్రీరాం ఐలయ్య, ముక్క కార్తీక్ ఉన్నారు.

## మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

భారతదేశ తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 193 వ జయంతి వేడుకలు మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని మామిండ్ల వాడ ఉర్దూ మీడియం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. మహిళల విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన ఆమె గొప్పతనాన్ని స్మరించుకున్నారు. నేటి మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బర్మావత్ యాదగిరి నాయక్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, మహాత్మ జ్యోతిరావు పూలే కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ఖాలీద్ హుస్సేన్, అధ్యక్షులు ఎస్.కే జలీల్, ప్రధాన కార్యదర్శి ఉప్పు శ్రీనివాస్ పటేల్, అంబేద్కర్ జయంతి కమిటీ గౌరవ అధ్యక్షులు వేల్పుల రత్నం, ఇప్పలపల్లి చంద్రశేఖర్, జమదగ్ని, తులసి లక్ష్మణమూర్తి, మహమ్మద్ అలీమ్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, వంశీ, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిప్యూటీ తహశీల్దార్ గా నిజాముద్దీన్

**సూర్య, వీణవంక**

వీణవంక మండల నూతన డిప్యూటీ తహశీల్దార్ గా నిజాముద్దీన్ భాద్యతలు మంగళవారం స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన డిప్యూటీ తహశీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి తహశీల్దార్ తిరుమల రావు డిజిటల్ సంతకం కీ ని అతని అనుమతి లేకుండా స్వీకరించి వివాదస్పద ధృవీకరణ పత్రం జారీ చేసినందున, దీనిపై తహశీల్దార్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా శ్రీనివాస్ రెడ్డి ని కలెక్టరేట్ కు బదిలీ చేశారు. కాగా అడిషనల్ కలెక్టర్ నిజాముద్దీన్ ను వీణవంక కు బదిలీ చేశారు.

# వెల్గటూర్ ఎంపీపీ పై వీగిన అవిశ్వాసం

**-అవిశ్వాస తీర్మానం తో అబాసు పాలైన కాంగ్రెస్ - ఎంపీపీ లక్ష్మివైస్ ఎంపీపీ పై అవిశ్వాసం వీగినట్లు వెల్లడించిన జగిత్యాల జిల్లా ఆర్డీవో నరసింహ మూర్తి**

**సూర్య వెల్గటూర్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల పరిషత్ అధ్యక్షురాలు కున్నమల్ల లక్ష్మి పై ఎంపిటిసి సభ్యులు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది.మంగళవారం వెల్గటూర్ మండల పరిషత్ సమావేశంలో ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం ఇవ్వడంతో వారి బల నిరూపణ కోసం జగిత్యాల జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి నరసింహ మూర్తి ఆధ్వర్యంలో బల నిరూపణ కోసం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపిటిసి సభ్యులు ఎవరు హాజరు కాకపోవడంతో ఎంపీపీ పై కున్నమల్ల లక్ష్మి పై పెట్టిన అవిశ్వాసం వీగిపోయినట్లు ఆర్డీఓ నరసింహ మూర్తి తెలిపారు.సభ్యులు ఎవరైనా సమావేశానికి హాజరైతే కోరం మేరకు నిర్ణయం జరిగేదని,కానీ సభ్యులు ఎవరు రాక పోవడంతో అవిశ్వాసం వీగిపోయినట్లు ఆర్డీవో తెలిపారు.విచిత్రం ఏమిటంటే అవిశ్వాస నోటీస్ పై సంతకం చేసిన సభ్యులు ఎవరు సమావేశానికి హాజరు కాలేదు. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన సమావేశం మధ్యాహ్నం 1గంట 40 నిమిషాల వరకు ఎంపిటిసి సభ్యుల హాజరు కోసం



ఆర్డీవో నరసింహ మూర్తి వేచి చూసారు.ఎంపిటిసి సభ్యులు ఎవరు హాజరు కాక పోవడంతో ఎంపీపీ లక్ష్మి పై సభ్యులు ప్రవేశ పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది. మండల పరిషత్ కార్యాలయం వద్ద అటు వైపు ఎవరు రాకుండా ధర్మపురి సి ఐ రమణమూర్తి,ఎసై ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**ఆదిలోనే అబాసు పాలైన కాంగ్రెస్**

ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంఎల్ ఏ గా గెలుపొందారు.ఆయన వర్గీయుల కొందరు గత డిసెంబర్11 వ తేదీన వెల్గటూర్ ఎంపీపీ పై అవిశ్వాసం పెట్టారు దీంతో మండలంలోని 15 ఎంపీటీసీ లకు గాను 10 మంది ఎంపిటిసిలు అవిశ్వాస తీర్మానం పై డిసెంబర్11 వ తేదీన అవిశ్వాసం ప్రకటించారు.ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపద్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కను సన్నల్లో జనవరి 9న నిర్వహించే అవిశ్వాసం పై ఒక్క రోజు ముందే ఎంపీపీ తో పాటు 5 గురు ఎంపిటిసిలు మాజీ మంత్రి కొప్పుల వద్ద క్యాంపు నిర్వహించగా అందులో పాతగూడూర్ ఎంపిటిసి లక్కాకు ల రాణి,ఎంపిటిసి ల ఫోరమ్ మండల అధ్యక్షుడు పోడేటి సతీష్,కప్పరావుపేట ఎంపిటిసి మూగల రాజేశ్వర్ సత్యం,వెల్గటూర్ ఎంపిటిసి పెద్దూరి హారిక భరత్,రాజారాం పల్లి ఎంపిటిసి గాజుల మల్లేషం, లు ఆరుగురు ఎంపీపీ కున్నామల్ల లక్ష్మికి 1/3 మంది ఎంపిటిసిలు మద్దతు తెలుపగా.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి ఎంపీటీసీ ల మద్దతు లేకపోవడంతో గత ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్ కు వెన్నుపోటు పొడిచి మళ్ళీ ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానానికి తెరలేపిన పలువురు కాంగ్రెస్ నేతలు ఆది లోనే అబాసు పాలైనట్లు చెప్పకనే చిప్పినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ తహసీల్దార్ ఆర్ శేఖర్,ఎండపల్లి తహసీల్దార్ ఉదయ్ కుమార్,మండల అభివృద్ధి అధికారి ఆకుల సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.




## మానకొండూరు ఎమ్మెల్యేను కలిసిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య,కోరుట్ల టౌన్**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు మంగళవారం అసెంబ్లీలోని కాంగ్రెస్ లేజీస్లేచర్ పార్టీ(సి ఎల్ పి )కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను జువ్వాడి కృష్ణారావు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియచేశారు.

## బదిరుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శ్రావణ్

**సూర్య జగిత్యాల టౌన్**



బదిరులసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అంకతి శ్రావణ్ ఎన్నికయ్యారు. హైద్రాబాద్ అబిడ్స్ లో మంగళవారం నిర్వహించిన తెలంగాణ బధిరుల సంఘం రాష్ట్ర స్థాయి ఎన్నికల్లో జగిత్యాల రూరల్ మండలం కల్లేడ గ్రామానికి చెందిన మాట వినికిడి లోపం గల బధిరుడు ఆంకతి శ్రావణ్ ఉపాధ్యక్షునిగా ఎన్నిక అయ్యారని ఎన్నికల నిర్వాహకులు తెలిపారు. శ్రావణ్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికకావడం పట్ల జగిత్యాల జిల్లా బధిర సంఘం సభ్యులు శ్రావణ్ ను అభినందించారు. బదిరుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానని అన్నారు. తన ఎన్నికకు సహకారం ఇచ్చిన రాష్ట్ర కమిటీకి , తోటి బధిర సోదరులకు హృదయా పూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.

## బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు ఆత్మీయ సత్కారం

**సూర్య,రాయికల్**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపతిపూర్ లో బదిలీ పై వెళ్ళిన కామని లక్ష్మణ్, వేముగంటి గిరిధర్ లను గ్రామ నాయకులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు,పాఠశాల యాజమాన్య కమిటీ, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు,మళ్ళీ అవకాశం ఉంటే భూపతిపుర్ పాఠశాలకు మళ్ళీ రావాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వెంకట రమణి,సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ జక్కుల రాజేంద్రప్రసాద్, నాయకులు ముత్యం రెడ్డి, మహేందర్, స్థానిక ఉపాధ్యాయులు గుగ్గిల్ల నర్సయ్య, గుర్రం శ్రీను,రాజా రెడ్డి, అనుపథ యూత్ సభ్యులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు రామస్వామి ,చిన్నయ్య, మహేష్, కార్తిక్, శ్రీను, గంగరాజం, గంగాధర్, నర్సయ్య, శంకరయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలి.

**సూర్య,రాయికల్**



రాయికల్ మున్సిపల్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వైద్య విధాన పరిషత్ సూపరిండెంట్ సుదక్షిణా దేవిని రాయికల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు కలిసి విన్నవించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సరియైన వసతులు లేవని, ప్రజలకు సరిపడ మందులు సైతం లేవని మరియు వైద్యులను త్వరగా నియమించాలని వైద్య విధాన పరిషత్ సూపరింటెండును కాంగ్రెస్ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మ్యాకలరమేష్,కొయ్యడి మైపాల్ రెడ్డి,ఏద్దండి దివాకర్ రెడ్డి,మొహమ్మద్ షాకీర్,కడకుంట్ల నరేష్, బత్తిని భూమయ్య,దాసరి గంగాధర్,బత్తిని నాగరాజు,పొన్నం శ్రీకాంత్,రాకేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించాలని కార్మికుల సమ్మె

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిలిచిపోయిన కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని కార్మికులు కార్యాలయం ఎదుట సమ్మె చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మట్లాడుతూ తమకూ గత రెండు నెలల నుండి జీతాలు రాకపోవడం వల్ల తమకి పొట్ట గడవడం చాలా కష్టంగా ఉందని వారి బాధను వ్యక్తం చేశారు. గత పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నప్పుడు తమకు అదనంగా పి.అర్.సి వెయ్యి రూపాయలు పెంచాడని అట్టి వేతనాలను కూడా ఇవ్వడం లేదని అన్నారు. తక్షణమే తమ వేతనాలను ఇవ్వాలని కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ ని డిమాండ్ చేశారు.ఆనంతరం కమిషనర్ స్పందించి బకాయి ఉన్నా వేతనాలను మరియు పీఆర్సీ పెంచిన వేయి రూపాయలతో కలిపి మొదటి నెల జీతం రెండు రోజుల్లో మరియు మిగతా బకాయిలన్నింటిని ఈ నెలాఖరులోగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కమిషనర్ హామీ ఇవ్వగానే కార్మికుల తమ సమ్మెను విరమించుకున్నారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు బర్ల లక్ష్మణ్, తాంద్ర సుమన్, లంక శ్రీకాంత్, మధురమ్మ, బూరం బాను తదితర కార్మికులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిటిసిలు

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల ఎంపీపీ కూనమల్ల లక్ష్మీ పై పెట్టిన అవిశ్వాస తీర్మానానికి కావాల్సిన మెజారిటీ(1/3) సభ్యులు హాజరు కాకపోవడంతో అవిశ్వాసం వీగింది.. దీంతో మంగళవారం కరీంనగర్ లోని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నివాసంలో యంపిటిల తో పాటు ఎంపీపీ లక్ష్మి మర్యాద పూర్వకంగా కలసి కొప్పుల ఈశ్వర్ కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనమల్ల లక్ష్మీ, ఎంపిటిసి, గాజుల మల్లేశం, యంపిటిసి ల ఫోరం అధ్యక్షులు పోడేటి సతీష్, పెద్దూరి హారిక,మూగల రాజేశ్వరి, లక్కాకుల రాణి, తో పాటు మాజీ ప్యాక్స్ చైర్మన్ పోనుగోటి రాంమోహన్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏలేటి కృష్ణా రెడ్డి,ప్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింహాచలం జగన్, ఎండపల్లి సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జగన్మోహన్ రెడ్డి, మూగల సత్యం, పోడేటి రవి, లక్కాకుల శ్రీనివాస్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి ట్రాలీ ఆటో బోల్తా

**సూర్య జగిత్యాల**



జగిత్యాల నుండి చల్ గల్ గ్రామంలోని ఎల్లమ్మ గుడికి భక్తులు మంగళవారం ట్రాలీ ఆటో లో వెళుతున్న క్రమంలో రోడ్డు పై అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు, నాలుగు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితులను జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించారు.

## మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కాచారం గ్రామంలో జరుగుతున్న శ్రీ మల్లికార్జున స్వామి జాతరకు మంగళవారం రోజు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతరలో పాల్గొని స్వామివారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడిపల్లి మండల ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి,యూత్ ప్రెసిడెంట్ సాయిని గంగారెడ్డి,మండల అధికార ప్రతినిధి చెపూరి నాగరాజు,ఎస్ సీ సెల్ ప్రెసిడెంట్ మ్యాదరి లాయర్,సీనియర్ నాయకులు ఉరుమడ్ల నర్సయ్య,దాసరి శంకర్ లు పాల్గొన్నారు.

## నేడు పొలాసలో రైతులు శాస్త్రావెత్తలతో చర్చాగోష్టీ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం పొలాస లో గల ఉత్తర తెలంగాణలోని ఏకైక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో బుధవారం రైతులు, శాస్త్రవేత్తలతో నువ్వు పంటపై చర్చాగోష్టి నిర్వహించనున్నట్లు పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏ డి ఆర్ గాదె శ్రీనివాస్ తెలిపారు. హైదరాబాద్, ముంబాయి నగరాల నుండి శాస్త్రవేత్తలు పాల్గొనే ఈ చర్చ గోష్టీలో 10 జిల్లాల నుండి రైతులు పాల్గొననున్నారని ఆయన వివరించారు. శాస్త్రవేత్తలు రైతులు పండించే నువ్వు పంటలో రైతుల సందేహాలను నివృత్తి చేస్తారని ఆయన వివరించారు

## పీఆర్సీ కమిషనర్ తో పెన్షనర్ల భేటి.

**సూర్య జగిత్యాల**

పీఆర్సీ కమిషనర్ ఎన్ శివశంకర్ తో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అస్సోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ సచివాలయంలో భేటీ అయినట్లు ఆ అస్సోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా అస్సోసియేషన్ ప్రతిపాదించిన పలు ప్రతిపాదనలను కమిషనర్ దృష్టికి తెచ్చామన్నారు.2023 జనవరి నుంచి పీఆర్సీ ఆమలు చేయాలని,బాకీ పడిన డి.ఏ.డి.ఆర్.ను పరిగణనలోకి తీసుకోవా లన్నారు. ఈ.హెచ్.ఎస్.కార్డుల ద్వారా నగదురహిత వైద్య చికిత్సను అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అమలు చేయాలని,సమస్యల పరిష్కా రం కోసం ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చెయాలని ,కనీస పింఛన్ రూ.25 వేలకు తక్కువ కాకుండా నిర్ణయించాలని తదితర పెన్షనర్స్ ప్రయోజ నకర అంశాలు పీఆర్సీ లో పెట్టాలని కోరామన్నారు.అంతకు ముందు కమిషనర్ కు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవనీత రావు,ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీయుద్దీన్, కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి,కార్యదర్శి ఎలదాసరి లింగయ్య,వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమక్క - సారలమ్మ జాతరకు పటిష్ట ఏర్పాట్లు ....

## - ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జాతర నిర్వహణ -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో నిర్వహించే సమక్క-సారలమ్మల జాతరకు ప్రణాళికాబద్ధంగా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక సంస్థల కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో నిర్వహించే సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై సింగరేణి కాలరీస్, ఎన్టిపిసి, రామగుండం మున్సిపాలిటి, రెవెన్యూ, సమక్క-సారలమ్మ బోర్డ్ మెంబర్లతో సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు నిర్వహించే సమక్క సారలమ్మ జాతర జిల్లాలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టంగా నిర్వహించేందుకు పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలని అన్నారు. జాతర నిర్వహణకు సంబంధించి క్షేత్ర స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో మరో సమావేశం నిర్వహించాలని, జాతర సమయంలో తప్పనిసరిగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు



ఎప్పటికప్పుడు పరిష్కరించే యంత్రాంగం తయారు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి శ్రీ సమక్క %--% సారలమ్మల జాతరను నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఫిబ్రవరి 21 నుంచి ఫిబ్రవరి 24 వరకు మూడు ప్రాంతాలలో జాతర నిర్వహించుటకు ప్రభుత్వం నిర్ణయించిందని, అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకునే ఈ జాతరను విజయవంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని అన్నారు. సమక్క-సారలమ్మల గద్దెలు మరమత్తు చేయటం, నిర్మించటం, ప్రహారి గోడకు రంగులు వేయటం, మొక్కుబడి, ఒడి బియ్యం భక్తులు వేయుటకు డ్రమ్ముల ఏర్పాటు ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చూసుకోవాలని తెలిపారు. జాతర జరుగు నాలుగు రోజులు వైద్య సిబ్బంది,108 వాహనం, మందులు అందుబాటులో ఉంచాలని, ఫైర్ ఇంజన్ 24 గంటల పాటు షిఫ్టు డ్యూటిలలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. జాతర జరుగు ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ ఇబ్బంది కల్గకుండా చూడాలని,అవసరమైన చోట సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ పోలీసు శాఖ వారిని ఆదేశించారు ఈ సమావేశంలో రామగుండం కార్పొరేషన్ మేయర్ అనిల్ కుమార్, ఏసిపి తులా శ్రీనివాస్ రావు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఏ. చంద్రశేఖర్, ఎక్సైజ్ శాఖ అధికారి మహిపాల్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ , గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం, తహాసిల్దారులు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టామ్ కామ్ జాబ్ మేళా

**-ఇజ్రాయిల్ కు కార్మికుల ఎంపిక**

**- ఎనిమిది వందల మంది హాజరు**

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలో టౌన్ హాల్ లో గల శుభమస్తు ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో ఇజ్రాయిల్ దేశానికి కన్స్ట్రక్షన్ సంబంధిత పని కొరకై కార్మికుల ఎంపిక కొరకు దరఖాస్తుల సేకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో టామ్ కామ్ మేనేజర్ అనిల్ కుమార్ వచ్చిన నిరుద్యోగ యువతకు సలహాలు సూచనలు , నియమ నిబంధనలు పాటించవలసిన మార్గదర్శకాలను ఉన్నటువంటి ఉద్యోగ వివరాలను తెలియజేసి దరఖాస్తులు స్వీకరించారు. ఈ జాబ్ మేళాకు సుమారు 800 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. ఈ ఉద్యోగాల నియమకం అందరి దరఖాస్తుల లోతైన పరిశీలన ద్వారా నియామకం జరిగి దరఖాస్తుదారులందరికీ చరవాణి ద్వారా వారి వారి నియామకం గురించి తెలియజేస్తారని మేనేజర్ అనిల్ కుమార్ తెలిపారు. ఈ నియమకానికి ప్రస్తుతం ఎలాంటి ఫీజులు చెల్లించిన అవసరం లేదని, ఒకవేళ దరఖాస్తు దారుడు ఎంపికైన తర్వాత వారి యొక్క విమాన ప్రయాణ ఖర్చులు మెడికల్ పరీక్షలు, వీసా ప్రాసెసింగ్ రుసుము, కేంద్ర ప్రభుత్వం యొక్క అడ్మినిస్ట్రేషన్ సుంకం చెల్లించాల్సి ఉంటుందని, అట్టి రుసుము శాఖ నియమ నిబంధ నల అనుసారమే చెల్లించాల్సి ఉంటుందని అదనంగా ఒక్క రూపాయి కూడా ఏ అధికారికి చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు . ఈ కార్యక్రవ ంలో జిల్లా ఉపాధి కార్యాలయ అధికారి సత్యమ్మ, ఐటిఐ శిక్షణాధికారి లక్ష్మీనారాయణ, హెల్ప్ డెస్క్ కౌన్సిలర్ సందీప్, ఐటీ కోఆర్డినేటర్ విశాల్, కానిస్టేబుల్ శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయోధ్య రామయ్య అక్షింతలు వితరణ

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని అయోధ్య,ఆలియా నాయక్ తండ గ్రామాల్లో అయోధ్య రామయ్య అక్షింతల వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. అయోధ్య గ్రామంలో మహిళలు పెద్ద సంఖ్యలో హారతులతో హాజరై అయోధ్య రామయ్య అక్షింతలను ఘనంగా ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలు ప్రదర్శించిన కోలాటం ఆటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఇంటింటికి తిరుగుతూ వితరణ కార్యక్రమం చేపట్టారు. అలాగే ఆలియా నాయక్ తండాలో రామయ్య అక్షింతలను నాయకులు,యువకులు,మహిళలు ఇంటింటికి వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్లు జీవన్ రెడ్డి,నందు నాయక్, కొండల్ రెడ్డి,గంగాధర్,చిరంజీవి,సురేష్, మహేష్,వసంత,రాజేష్,శ్రీకాంత్,మదన్, మహిళలు యూత్ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత శరణ్య కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం , కలవచర్ల గ్రామానికి చెందిన ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య సావిత్రిబాయి పూలే అవార్డు అందుకున్న సందర్భంగా ఆమెను బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంఛార్జి జనగామ రవికుమార్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 03వ తేదీన హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో నిర్వహించిన 193వ రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాలలో భాగంగా వివిధ సేవారంగంలో సేవలందించిన మహిళలను సన్మానించడం జరిగిందని అన్నారు. దీనిలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం , కలవచర్ల గ్రామానికి చెందిన ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య ని తెలంగాణ పంచాయతీ రాజ్ మంత్రి వర్యులు సీతక్క చేతుల మీదుగా సన్మానం అందుకోవడం జరిగిందన్నారు. డాక్టర్ శరణ్య కి ఈ అవార్డ్ రావడం చాలా సంతోషకరం అని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరుకుంటూ అభినందనలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల అధ్యక్షుడు రేణు కుంట్ల మల్లేష్, బేగంపేట సెక్టార్ ప్రధాన కార్యదర్శి కన్నూరి రవి పాల్గొన్నారు.

## విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలి.

**- మండల విద్యాధికారి గంగాధర్**

**సూర్య,రాయికల్**

రాయికల్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాయికల్ మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు వారి పాఠశాలల్లో నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమాల గురించి,తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి,ఆదర్శ బోధనా పద్ధతుల గురించి చర్చించడం జరిగింది. అలాగే బోధనోపకరణాలను తయారు చేసి ప్రదర్శించటం జరిగింది. ఈ సందర్భంగా మండల రిసోర్స్ పర్సన్లు రాపర్తి శ్రీధర్, ఉషకోల రాము ఉపాధ్యాయులకు సూక్ష్మ బోధన ప్రణాళికల ఆధారంగా ఏ విధంగా చేయాలో వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండల విద్యాశాఖాధికారి మూలస్తం గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కనీస సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని,ప్రణాళికల ఆధారంగా బోధించాలని, విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు సకాలంలో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ కడకుంట్ల అభయ్ రాజ్,మాచర్ల మహేష్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ కుడుకల రవీందర్ పాల్గొన్నారు.



## పొరుమల్ల గ్రామాన్ని సందర్శించిన వ్యవసాయ కళాశాల విద్యార్థులు

**సూర్య మేడిపల్లి**

మండలంలోని పొరుమల్ల గ్రామాన్ని మంగళ వారం రోజు జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తౌ టి తిరుపతి రెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన మానవ అభివృద్ధి గురించి వివరించాడు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు మాట్లాడుతూ గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణలో భాగంగా గ్రామ నమూనా గురించి రైతులకు వివరించారు. ఉద్యాన పంటలైన మామిడి,ఆయిల్ ఫామ్ తోటలు,పసుపు,కూరగాయలు,వ్యవసాయ పంటలైన వరి,మొక్కజొన్న,చెరకు తదితర పంటల గురించి భిందు సేద్యం పెట్టుబడి ఖర్చు గురించి రైతులను అడిగి వారి అనుభవాలను తెలుసు కొన్నారు. ఈ సందర్భంగా ఫాక్స్ ఛైర్మెన్ నాగిరెడ్డి శ్రీనివాస్,మేడిపల్లి వివిధ పంటల క్షేత్ర ప్రదర్శనలో విద్యార్థులు వారి అనుభవాలు పంచుకొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ రెడ్డి,డాక్టర్ పవన్ కుమార్,డాక్టర్ అక్షిత్ లు పాల్గొన్నారు.

## వోజ్రబిభౌతికకాయన్ని నివాళులర్పించిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి స్థానిక మండలనికి చెందిన ఎంపిటిసి బషీర్, తల్లి వోజ్రబి, అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్, ఎండపల్లిలో వారి స్వగృహంలో వో జ్రాభి భౌతికకాయన్ని నివాళులు అర్పించి భావోద్వేగం చెందారు .వో జ్రాభి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి,అంబరీ పేట ఎంపిటిసి సుజాత రాజేషం,అధికార ప్రతినిధి విజయ్,వెంకట స్వామి తదితరులు ఉన్నారు.

## బెదిరింపులకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

**సూర్య ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి గ్రామానికి చెందిన అబ్బిడి సురేందర్ రెడ్డి అతని స్నేహితులైన గుండ్ల కర్తి గ్రామం మొగిలిపల్లి మండలం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఎండి రియాజ్, జివ్వాజి కుమార్ స్వామి, చిలుక సురేష్ అను నలుగురు స్నేహితులు ఒక ముఠాగా ఏర్పడి అమాయక ప్రజలను బెదిరిస్తూ డబ్బులు ఇవ్వమని బెదిరిస్తున్నారని వారి వేధింపులు భరించలేక ఒక బాధితుడు ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి అబిడి సురేందర్ రెడ్డి, రియాజ్, కుమారస్వామి లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని, సురేష్ పరారీ లో ఉన్నారని పోలీసులు తెలిపారు.

## గంజాయి అక్రమ రవాణా చేసిన వ్యక్తి అరెస్ట్

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి ని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం మండలం లోని గర్రెపల్లి గ్రామం వద్ద కు గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నలిమెల వినోద్ ను టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ప్రసాద్ సిబ్బందితో కలిసి తనిఖీ చేయగా 35 వేల రూపాయల విలువ చేసే 1.750 కిలోల డ్రై గంజాయి దొరికగా నిందితుడు వినోద్ ను అరెస్ట్ చేసి సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను గుర్తించిన సిఈఐఆర్ పోర్టల్

**-అందించిన రామగిరి ఎస్సై కటికే రవిప్రసాద్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన వైట్ల సాయి పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను సిఈఐఆర్ పోర్టల్ గుర్తించిందని రామగిరి ఎస్సై కటికే రవి ప్రసాద్ తెలిపారు. వైట్ల సాయి తన సెల్ ఫోన్(సాంసంగ్) ఎక్కడో పడిపోయిందని రామగిరి పోలీసులకు కంప్లైంట్ చేయగా సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని గుర్తించి రామగిరి ఎస్సై కటికే రవిప్రసాద్ బాధితునికి ఫోన్ ని అందచేశారు. ఈ సందర్భంగా ఎస్సై కటికే రవి ప్రసాద్ మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్న, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశం ను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్, అనుమానిత వస్తువులు, లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని, అంతేగాని అటువంటి వస్తువులను తమ దగ్గర ఉంచుకోవడం నేరం అని తెలిపారు.

# ఈ నెలాఖరుకల్లా కష్టం మిల్లింగ్ లక్ష్యం పూర్తి చేయాలి

## - తహశీల్దార్ లు ప్రత్యేక దృష్టి పెట్టి రైస్ మిల్లర్లు రోజు వారి టార్గెట్ పూర్తి చేసే చూడాలి
## - వారం రోజుల్లో రెవెన్యూ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి
## - విడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లాలో భారత ఆహార సంస్థ(ఎఫ్‌సీఐ)కి రైస్ మిల్లర్ లు ఇవ్వాల్సిన బియ్యం టార్గెట్ నెలాఖరు లోగా పూర్తి అయ్యేలా తహశీల్దార్ లు మానిటర్ చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. రోజూ వారి టార్గెట్ నిర్దేశించుకునీ టార్గెట్ పూర్తి చేయాలన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి విడియో కాన్ఫరెన్స్ ద్వారా తహశీల్దార్ లతో సీఎంఆర్ డెలివరీ వేగవంతం, భూ సంబంధిత ఫిర్యాదుల పరిష్కారం, ఓటు నమోదు దరఖాస్తుల పరిష్కారం సహా పలు అంశాలపై ఆర్డీఓ లు, తహశీల్దార్ లకు దిశా నిర్దేశం చేశారు.హై కోర్ట్ , ఇతర ఉన్నత న్యాయ స్థానాల పెండింగ్ కేసుల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. కోర్ట్ ఆర్డర్ ప్రకారం టైమ్ లైన్ లో అర్జీలను పరిష్కరించాలని చెప్పారు. భూ సంబంధిత ఫిర్యాదుల పరిష్కారం వేగంగా జరిగేలా చూడాలన్నారు. ఈ అంశంలో ఎల్లారెడ్డి పేట పనితీరు బాగుందని ప్రశంసించారు. కోనారావు



పేట మండలంలో అపరిష్కృత అర్జీలు ఎక్కువగా ఉన్నాయన్నారు .పనితీరు బాగోలేదని తహశీల్దార్ ను కలెక్టర్ మందలించారు. తహశీల్దార్ లు అందరూ భూ సంబంధిత ఫిర్యాదుల పరిష్కారం వారం రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. మీసేవ సర్వీసెస్ పెండింగ్ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. తంగళ్ళపల్లి, కోనా రావుపేట , బోయినీపల్లి మండలాలలో ఆదాయ సర్టిఫికెట్ సంబంధింత దరఖాస్తులు చాలా వరకు పెండింగ్లో ఉన్నాయన్నారు. రేపటికల్లా పూర్తి చేయాలన్నారు. ఎన్నికలు, ప్రజా పాలన ఇతర కార్యక్రమాలు ఉన్న రొటీన్ జాబ్ తహశీల్దార్ లు నిర్లక్ష్యం చేయవద్దన్నారు వెనువెంటనే మీ సేవా సర్వీసెస్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను మిషన్ పరిష్కరించాలన్నారు.వారం రోజుల్లో రెవెన్యూ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. తంగళ్ళపల్లి మండల సర్వే యర్ పనితీరు బాగోలేదని అతనిపై చార్జెస్ ఫ్రేం చేయాలని కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ కు సూచించారు. త్వరలో పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఫారం – 6,7,8 దరఖాస్తుల పరిష్కారం పై దృష్టి పెట్టాలని సూచించారు. ఓటరు జాబితాలో డబుల్, డూప్లికేట్, డెత్ ఓటర్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . అర్హులైన యువతను ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. ప్రజా పాలన డేటా ఎంట్రీ వేగంగా, క్వాలిటీ గా జరిగేలా తహశీల్దార్ లు మానిటర్ చేయాలని చెప్పారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు ఎన్ ఖీమ్యా నాయక్, పూజారి గౌతమి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి గంగయ్య ,జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి ,పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జితేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి యువజన ఉత్సవాలకు ఫైన్ ఆర్ట్ కళాశాల విద్యార్థిని

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జాతీయస్థాయి యువజన ఉత్సవాలకు తంగళ్ళపల్లి గిరిజన గురుకుల మహిళా ఫైన్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థిని సి భార్గవి ఎంపికయ్యారు. ఈనెల 5న రాష్ట్రస్థా యిలో నిర్వహించిన యువజన ఉత్సవాలలో భాగంగా హస్తకళ విభాగంలో భార్గవి తన నైపుణ్యాన్ని చాటారు. భార్గవి హస్తకళ నైపుణ్యాన్ని గుర్తించిన నెహ్రూ యువ కేంద్రం అధికారులు మహారాష్ట్రలోని నాసిక్ లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు.జాతీయస్థాయి పోటీలక ఎంపిక అయిన మహిళా గురుకుల ఫైనాన్స్ విద్యార్థిని భార్గవిని కళాశాల ప్రిన్సిపల్ రజనీ తోపాటు ఉపాధ్యాయ బృందం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రామ శ్రీనివాస్ మృతి పట్ల కొవ్వొత్తులతో సంతాపం

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రామ శ్రీనివాస్ గుండెపోటుతో మంగళవారం మృతి చెందడం పట్ల హుజురాబాద్ పట్టణంలో పద్మశాలీలు అంబేద్కర్ చౌరస్తా వద్ద కొవ్వొత్తులతో సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీలకు సహాయ సహకారాలు అందించడంలో ముందుండి తోడ్పడే వ్యక్తి అకాల మరణం చెందడం పద్మశాలీలకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో జక్కని సంజయ్ కుమార్, బండారి సదానందం, సబ్బని రాజేందర్, చిలకమర్రి శ్రీనివాస్, మంద బిక్షపతి, చంద్రశేఖర్, సంఘం సత్యనారాయణ, సంఘం శ్రీనివాస్, కుడికాల సాయి, పోతరాజు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన దూడం నరేందర్ అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా బెల్టు షాపు నడుపుతున్నాడు. ప్రజలకు ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నడనే ఖచ్చితమైన సమాచారం రాగా వెంటనే వీణవంక ఎస్ఐ బి. వంశీకృష్ణ అతని షాపు ను తనిఖీ చేయగా రూ. 10,420 విలువ గల మద్యంను సీజ్ చేసి అతని పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సేవలు వినియోగించుకొండి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రము ఏర్పాటు చేసినట్లు, దానిని ప్రజలు వినియోగించు కోవాలని హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయం పోస్ట్ మాస్టర్ యు. మహేందర్ కోరారు. మంగళవారం పోస్ట్ ఆఫీస్ లో ఈ కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఆధార్ కేంద్రం లో ఆధార్ నమోదు, ఆధార్ లో సవరణలు, డిమోగ్రాఫిక్ ( పేరు, పుట్టిన తేది/ వయస్సు, లింగము, అడ్రస్, మొబైల్ నంబర్, ఈ – మెయిల్) మార్పులు, బయోమెట్రిక్ (ఫోటో, వేలిముద్రలు, కనుపాపలు)కు సంబంధించిన మార్పులు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ మార్పుల కోసం తమ ఒరిజినల్ పత్రాలను తీసుకుని నమోదు లేక మార్పులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

## భారత అంతర్జాతీయ సైన్స్ ఉత్సవాలకు వెనీల ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



హర్యాణా రాష్ట్రం లోని ఫరీదాబాద్ లో భారత ప్రభుత్వం చే ఈ నెల 16 వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు నిర్వహించే భారత అంతర్జాతీయ సైన్సు ఉత్తవాలకు రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన సాయిండ్ల తిరుపతి కుమార్తె సాయిండ్ల వెనీల ఎంపిక అయినట్లు నిర్వాహకులు ప్రకటించారు. వెనీల హైదరాబాద్ లోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో చదువు తున్నారు. ఈ ఉత్సవాలలో సైన్సు లిటరేచరపై తను ప్రసంగించనున్నారు.

## నేరాల నియంత్రణ, కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్రపోషిస్తాయి

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య వీర్నపల్లి**



నేరాల నియంత్రణ, కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్రపోషిస్తాయని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.
వీర్నపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 06 సిసి కెమెరాలను ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డితో కలసి ప్రారంభించినారు.కెమెరాలని ఏర్పాటు చేసినందుకు ట్రాక్టర్,టెంట్ హౌస్ అసోసియేషన్ వారిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అభినదించినారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా 100 మంది పోలీస్ వారితో సమానం అని సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలను నియత్రించవచ్చు అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి గ్రామంలో విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంతాలలో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించే అవకాశం ఏర్పడుతుందని, ఒకవేళ దొంగతనం జరిగినా సిసి కెమెరాల ద్వారా వారిని గుర్తించి పెట్టుకోవచ్చని చెప్పారు.నిఘా నేత్రల నీడ లో నేరాల నియంత్రణ పై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించింది అన్నారు. ప్రజల రక్షణ భద్రత గురించి పోలీసులు ఎల్లవేళలా పనిచేయడం జరుగుతుందన్నారు. సీసీ కెమెరాలు ఉంటే గ్రామంలలో, కాలనీ లలో ప్రజలకు రక్షణగా సెక్యూరిటీగా 24%ు%7 పనిచేస్తాయని తెలిపారు. ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను గుర్తించడానికి సిసి కెమెరాలను ఎంతోగానో ఉపయోగ పడతాయన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఉదయ్ రెడ్డి, సి.ఐ శశిధర్ రెడ్డి, ఎస్.ఐ నవత, వీర్నపల్లి గ్రామ సర్పంచ్ పాటి దినాకర్ ,ఎంపీటీసీ మల్లారపు అరుణ్ కుమార్, బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్ ,ఉపసర్పంచ్ బోయిన్ రవి తదితరులు పాల్గొన్నారు.

## నిధులు లేక నిలిచిపోయిన అంబేద్కర్ భవనము

**సూర్య ముస్తాబాద్**

గత ప్రభుత్వంలో స్థానిక మండలములో ఎస్సీలకు అంబేద్కర్ భవనము కావాలని గత టిఆర్ఎస్ ప్రభుత్వం 50 లక్షలు మంజూరు చేసింది. సంఘ భవనం నిధులు సరిపోక మధ్యలోనే ఆగిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకొని సంఘ భవన పూర్తి నిర్మాణానికి మరో 60 లక్షలు కావాలని, మండల అంబేద్కర్ సంఘ మండల అధ్యక్షులు కంపెల్లి శ్రీనివాస్ కోరారు.



## బిజెపి గూటికి చేరిన బి ఆర్ ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మంద రాజేందర్

**సూర్య వేములవాడ టౌన్**



వేములవాడ నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు మంద రాజేందర్ బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వేములవాడ రూరల్ మండలంలో జరిగిన ఓ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ వారికి పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు పలువురు యూత్ నాయకులు పార్టీ కండువా కప్పుకున్నారు. అయితే రాష్ట్రంలో నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఉనికి లేకపోవడంతో బిజెపిలోకి వెళ్లినట్లు తెలుస్తుంది.

## ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో అధికారులు కృషి చేయాలి

### - ఎంపీపీ పర్లపెల్లి వేణుగోపాల్

**సూర్య బోయినపల్లి**



బోయిన్‌పల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ పర్లపెల్లి వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నాయకులు అధికారులు కలిసికట్టుగా సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా నిరంతరం ప్రయత్నం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కత్తెరపాక ఉమా కొండయ్య, వైస్ ఎంపీపీ నాగయ్య, సెస్ డైరెక్టర్ సుధాకర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి ఎంపీడీవో నల్లా రాజేందర్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న యోగేష్ మోహన్ దీక్షిత్

**సూర్య వేములవాడ టౌన్**



డైరెక్టర్ ( LWE-II) హెూమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీకి చెందిన యోగేష్ మోహన్ దీక్షిత్ తాత్కాలిక పర్యటన కార్యక్రమం నేపథ్యంలో మంగళవారం వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నాగిరెడ్డి మండపంలో అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను ఆలయ పర్యవేక్షణలో తిరుపతిరావు ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి రాములు అందజేశారు. వారి వెంట వేములవాడ అర్బన్ ఆర్ ఐ సతీష్ కుమార్ శరత్ ఉన్నారు.

# జోరుగా కల్తీ మద్యం విక్రయాలు....

## - నామమాత్రంగా ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

**సూర్య వేములవాడ టౌన్ :**

వేములవాడ మండల కేంద్రంలో కల్తీ మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి నిత్యం వేలాది మంది భక్తులు రాజన్న దేవస్థానం కి వస్తూ ఉంటారు ఇదే అదునుగా చూసిన వైన్ షాప్ యజమానులు మద్యాన్ని కల్తీ చేసి సొమ్ము చేసుకుంటున్నారు అని ప్రజలు వాపోతున్నారు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు అని షాపు ముందు పెద్ద గందరగోళమే చేశారు వేములవాడ మండల కేంద్రంలో కల్తీ మద్యాన్ని అరికట్టడంలో ఎక్సైజ్ శాఖ అధికారులు విఫలం చెందారనీ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి పట్టణ ప్రాంతాల్లోని వైన్ షాపుల నుంచి గట్టిగానే ముడుపులు మూడుతున్నాయని పలువురు తీవ్ర



విమర్శలు చేస్తున్నారు అత్యధికంగా అమ్ముడుపోయే బ్రాండ్లలో చీపులిక్కరు కలుపుతున్నారని కొన్ని వైన్సుల్లో నీళ్లు కలిపిన మద్యం విక్రయాలు జరుపుతున్నారని సమాచారం ఉదయం 10 గంటలకు ముందు రాత్రి పది గంటల తర్వాత మద్యం కల్తీ చేస్తున్నారని తెలుస్తున్నది మద్యం సీసాల పైన సిల్లు ఉండగానే చాకచక్యంగా మూతలు తొలగించి అందులో కొంత మధ్యాన్ని తీసి దానిని మరో సీసాలో పోస్తున్నారని వాటిలో చీపు లిక్కర్ కలిపి మళ్లీ యధావిధిగా షాపుల్లో పెట్టి మద్యం ప్రియులకు విక్రయిస్తున్నట్లు సమాచారం

**అనారోగ్య సమస్యలు**

కల్తీ మద్యం ద్వారా ఆయా షాపుల యజమానులు రోజుకు 20 నుంచి 30 వేల రూపాయల వరకు ఆదాయం పొందుతున్నట్లు ప్రచారం జరుగుతున్నది కల్తీ మద్యం వల్ల మద్యం ప్రియులు తీవ్రమైన తలపోటుకు గురవుతున్నారు ఎసిడిటీ, కాళ్లు, చేతులు విపరీతంగా లాగడం వంటి అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. కల్తీ మద్యం విక్రయిస్తూ



పట్టుబడిన వైన్స్ యజమానులకు జరిమానాలు మాత్రమే విధిస్తున్నారు. లైసెన్సులను రద్దు చేసే నిబంధన లేకపోవడంతో కల్తీ మద్యం విక్రయాలకు నియంత్రణ లేకుండా పోయింది. అధికారులను వైన్ షాపుల యజమానులు మచ్చిక చేసుకుంటుండడంతో పెద్దగా తనిఖీలు చేపట్టడం లేదని ఆరోపణలు ఉన్నాయి ప్రభుత్వం విధించే టార్గెట్ల పైనే అధికారులు దృష్టి పెడుతున్నారు తప్ప కల్తీ మద్యం అమ్మకాలపై ప్రత్యేకించి తనిఖీలు చేయకపోవడంతో మద్యం ప్రియుల ఆరోగ్యం గుండ్ల అవుతున్నది ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి కల్తీ మద్యం అమ్మకాలను నివారించి కల్తీకి పాల్పడుతున్న వైన్ షాపుల లైసెన్సులను రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# అల్ఫోర్స్ విద్యార్థులకు కాంస్య పతకాలు,

**సూర్య,కరీంనగర్ రూరల్**



స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ బాలుర జూనియర్ కళాశాలలో కళాశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి ఫుట్బాల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ లో కాంస్య పతకాలు సాధించినట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా? వి. నరేందర్ రెడ్డి తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని ప్రత్యేకంగా విజయాలను సాధించే విధానాలను తెలుసుకుంటామని చెప్పారు. క్రీడల్లో లభించే లాభాలు మరే ఇతర అంశాల్లో సాధ్యం కాదని చెప్పారు. విద్యార్థులకు పోటీతత్వంతో పాటు సత్సంబంధాలు ఏర్పరిచే విధంగా ఉంటాయని తెలుపుతూ ప్రతి విద్యార్థి క్రీడా రంగాల్లో పాల్గొని వాటిలోని విషయాలను సముచితంగా తెలుసుకొని ఉత్తమంగా ఉండాలని వారు సూచించారు.ఇటీవల కాలంలో గత నెల 29వ తేదీన నుండి జనవరి 1తేదీ వరకు తమిళనాడులో జాతీయ స్థాయి ఫుట్బాల్ టెన్నిస్ ఛాంపియన్షిప్లో కళాశాలకు చెందిన ఎల్.వీక్షిత్, జి.సిరిశరణ్ అత్యుత్తమ ప్రదర్శనతో ఘన విజయం సాధించడమే కాకుండా కాంస్య పతకాలు సాధించడం చాలా హర్షదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# రెవెన్యూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి.

- మండలంలోని రైస్ మిల్లులు తనిఖీ
- నిర్దేశిత గడువులోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ మిల్లర్లు సరఫరా చేయాలి
- అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్

**సూర్య,కోనరావుపేట**

తహశీల్దార్ కార్యాలయంలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, ఆదాయ, కుల, నివాస, తదితర ధృవీకరణ పత్రాల మంజూరులో అలసత్వం చేయవద్దని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్ ఆదేశించారు. మంగళవారం కోనరావుపేట మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, పెండింగ్ లో ఉన్న రెవెన్యూ దరఖాస్తుల వివరాలను ఆరా తీశారు. భూ సంబంధిత ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించాలని తహశీల్దార్ ను ఆదేశించారు. అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులకు సకాలంలో స్పందించాలని అన్నారు. ఓటరు జాబితాకు సంబంధించి ఫారం -6,7,8 దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి సారించాలని, ఓటరు జాబితాలో డూప్లికేట్, మరణించిన వారి పేర్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజా పాలన డేటా ఎంట్రీ వేగంగా జరిగేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.అనంతరం మండలంలోని నిజామాబాద్, మర్తనపేట, కొలనూర్ గ్రామాల్లోని రైస్ మిల్లులను పౌర సరఫరాల శాఖ అధికారులతో కలిసి ఆయన క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. భారత ఆహార సంస్థ(ఎఫ్‌సీఐ)కి రైస్ మిల్లర్ లు సరఫరా చేయాల్సిన బియ్యం నిర్దేశిత గడువు ఈ నెల 31 వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.రోజువారీగా లక్ష్యం కేటాయించుకొని బియ్యం సరఫరా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.వీరి వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, తహశీల్దార్ విజయ్ ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినిలలో జీవన నైపుణ్యాలను ప్రోత్సహించాలి

## -జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

విద్యార్థినిల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు జీవన నైపుణ్యాలు దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. ఆ దిశగా వారిని ప్రోత్సహించా లన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తంగళ్ళపల్లి కేజీబీవీ లో గ్రామీణ ప్రాంత కిశోర బాలికల కోసం జీవన నైపుణ్యాలు పెంపొందించడానికి టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ సౌజన్యంతో ప్రయోగాత్మకంగా



అమలు అవుతున్న షేరో ( స్టీమ్బేస్డ్ హోలీ స్టిక్ ఎడ్యుకేషన్ విత్ రైట్ ఆర్గనైజేషన్) ప్రాజెక్ట్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి తో కలిసి పరిశీలించారు. దీనిలో భాగంగా పిల్లలు సైన్స్ పాఠాలు, టెక్నాలజీ, ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్ మొదలైన సబ్జెక్టులలో నైపుణ్యం పెంపొందించడానికి ప ప్రత్యేక పరికరాల ద్వారా అందిస్తున్న శిక్షణ తీరును, వివిధ రకాల కృత్యాలను పరిశీలించారు. విద్యార్థులను ఆ కృత్యాల ఏ విధంగా తయారు చేశారు వాటి ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. మారు మూల గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థినిలు ఆధునిక ప్రపంచంతో పోటీపడేలాగా జీవన నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రభావవంతంగా అమలు చేస్తూ జీవన నైపుణ్యాలతో పాటు ప్రాక్టికల్ గా పాఠాలు నేర్పించడం, ఆక్టివిటీ బేస్డ్ ద్వారా విద్యను అందించడం, ప్రయోగ నైపుణ్యాలు నేర్పించడం,



స్వయంగా చేసి చూపించే నైపుణ్యాలను పెంపొందించడం, ఒత్తిడినీ ఎలా ఎదుర్కోవడం, నాయకత్వం, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొం దించడం వంటి కార్యక్రమాల వల్ల తమ భవిష్యత్ కు బంగారు బాటలు వేసేందుకు దోహదం చేస్తుందని చెప్పారు. సందర్శనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్యామల తదితరులున్నారు.

## శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో

# ముందస్తుగా సంక్రాంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎస్ వి జె సి కళాశాల విద్యార్థులు రాబోయే సంక్రాంతి పండుగను కనుల విధంగా అత్యంత వైభవంగా ఆటపాటలతో సంప్రదాయ పద్ధతిలో, ముత్యాల ముగ్గులతో , డుడు బసవన్నతో అంగరంగ వైభవంగా



పల్లె వాతావరణం కళ్లకు కట్టిన విధంగా పండుగను కళాశాలలో ఉపాధ్యాయ బృందంతోపాటు తల్లిదండ్రులు అందరు కూడా ఈ యొక్క వేడుకలలో పాలుపంచుకొని సంబరాలను జరుపుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అయినటువంటి మహిపాల్, వరప్రసాద్, హరికృష్ణ, రామ్ రెడ్డి, సంతోష్ రెడ్డి విద్యార్థులతో పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ అయినటువంటి హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు పండుగ యొక్క ప్రాముఖ్యత తెలియడానికి



సంప్రదాయపరంగా ఈ యొక్క వేడుకను జరుపుకున్నట్లు వివరించారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## - సుసంపన్న, శక్తివంతమైన భారత దేశంగా మలచడంలో అందరం భాగస్వాములమవుదాం

## - మధ్యప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

**సూర్య - మానకొండూర్ :**

దేశ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మధ్యప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.మంగళవారం మానకొండూరు మండలం కొండపల్కల గ్రామానికి చేరుకున్న మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, హెూం మంత్రిత్వ శాఖ డైరెక్టర్ యోగేష్ మోహన్ దీక్షిత్, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మొదటగా వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి జాతీయ గీతాలాపణతో కార్యక్రమాన్ని కొనసాగించారు. అనంతరం విద్యార్థుల చేసిన సాంస్కృతిక కార్యక్రమాన్ని విక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి వికసిత భారత్ యోజన పథకాలు క్షేత్రస్థాయిలోని గ్రామాలకు చేరుతున్నాయని అన్నారు. భారతదేశాన్ని శక్తివంతమైన, అభివృద్ధి చెందిన సుసంపన్న దేశంగా తీర్చిదిద్దడం జరుగుతుందని, జాతి సమైక్యత సమగ్రతను కాపాడేలా చారిత్రాత్మక నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజల కొరకు రూపొందించిన సంక్షేమ పథకాలు దేశంలోని చిట్టచివరి పేద వారికి అందించేలా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారునికి ఉచితంగా బియ్యం, గోధుమలు అందించడం జరుగుతుందని,కోవిడ్ మహమ్మారితో దేశం అతలాకుతలం అవుతున్న వేళ దూరదృష్టితో కోవిడ్ వ్యాక్సిన్ తయారు చేసే ఫార్మా సంస్థలకు సహకారాన్ని అందించి దేశ ప్రజలకు 200 కోట్ల కొవిడ్ వ్యాక్సిన్ లు పూర్తి ఉచితంగా అందించారన్నారు. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా పేద వారికి ఇంటి నిర్మాణం కొరకు సహకారాన్ని అందించారని పేర్కొన్నారు. మహిళలు కట్టెల పోయి లపై వంట చేసుకుంటూ అవస్థలు పడకుండా ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ లు అందించారన్నారు.చిరువ్యాపారులకు పీఎం స్వనిధి పథకం ద్వారా ఎటువంటి పూచీకత్తు లేకుండా బ్యాంకుల ద్వారా 10వేల ఆర్థిక సహాయాన్ని అందిచడం మాత్రమే కాకుండా, ఋణాన్ని సకాలంలో చెల్లించే వారికి రెట్టింపు మొత్తం తిరిగి ఋణంగా అందించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవించే వారికి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా సహాయాన్ని అందించడం మాత్రమే కాకుండా అతివృష్టి, అనావృష్టి మొదలైన వాటి ద్వారా పంట నష్ట పోయిన రైతును ఫసల్ బీమా యోజన పథకం ద్వారా ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి అడుగులోనూ ఆసరాగా నిలుస్తూ జన్ దన్ యోజన పథకం, పీఎం కౌసల్ యోజన, విశ్వకర్మ యోజన మొదలగు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కొరకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకుని 2047 నాటికి భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.హెూం మంత్రిత్వ శాఖ డైరెక్టర్ యోగేష్ మోహన్ దీక్షిత్ మాట్లాడుతూ, కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి పేదవారు సద్వినియోగం చేసుకుని 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ గా మార్చేందుకు కృషి చేయాలని అన్నారు.కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం ద్వారా నమోదు చేసుకునే వారికి దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన ఆసుపత్రుల ద్వారా 5 లక్షల విలువైన ఉచిత వైద్య సహాయాన్ని అందించడం జరుగుతుందని, ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రేపటి భావిభారతం ఆరోగ్యంగా ఉండాలనే



సంకల్పంతో రూపొందించిన పోషన్ అభియాన్ కార్యక్రమం ద్వారా గర్భిణిగా ఉన్నప్పటి నుండి పోషకాహారాన్ని అందించడం జరుగుతుందని వివరించారు.

అనంతరం కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ఆయుష్మాన్ భారత్, పోషన్ అభియాన్, ప్రధానమంత్రి ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి జీవన్ యోజన మొదలగు పథకాలను గురించి వివరించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం జారీచేసిన వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి అభిప్రాయాలను వివరించగా, వారిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో చివరగా వికసిత భరత్ సంకల్ప్ యాత్ర పోస్టర్, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, గ్రామ సర్పంచ్ నల్ల వంశీధర్ రెడ్డి, ఎంపిటిసిలు గుర్రాల వెంకటరెడ్డి, గట్టు రజిత, కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్, ఎస్ బి యం కిషన్ స్వామి, ఎల్ డి ఎం ఆంజనేయులు, జిల్లా వైద్యాధికారి లలిత, సంక్షేమ అధికారి సరస్వతి, వ్యవసాయాధికారి శ్రీధర్,బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్,రంగు భాస్కరాచారి, రాపాక ప్రవీణ్,కత్తి ప్రభాకర్ గౌడ్,అడప రవి,బొంగోని శ్రీనివాస్ గౌడ్, దూలం కిరణ్ గౌడ్,అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.







## ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలు

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలంలోని అడవి పదరా లాల్చిన తండా గ్రామాల్లోని భక్తులు అయోధ్య భవ్య రాము మందిరములో జనవరి 22వ రోజు శ్రీ సీతారామచంద్ర స్వామి ప్రతిష్ఠ కార్యక్రము సందర్భంగా రాములవారి అక్షింతలు వీర్నపల్లి మండలంలోని అడవిపదిర, లాల్ సింగ్ తాండ గ్రామాలలో ఇంటింటికి తిరిగి అక్షింతలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, తిరుపతిరెడ్డి ,గజన్, శివ, మహేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్న చల్మెడ

**సూర్య మేడిపల్లి**



మేడిపల్లి మండలంలోని కాచారం గ్రామంలో జరుగుతున్న మల్లికార్జున స్వామి జాతరలో బీ అర్ ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గం ఇంచార్జీ చెల్మేడ లక్ష్మీ నరసింహ రావు మంగళ వారం రోజు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం చెల్మేడ ను ప్రజా ప్రతినిదులు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్యాల శురేష్,జగిత్యాల జిల్లా జెడ్ పి వైస్ చైర్మన్ ఒద్దినేని హరి చరణ్ రావు,ఉప సర్పంచ్ సాయికృష్ణ,వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీజేపీ కార్యకర్త ఇంటికి వెళ్లిన మధ్యప్రదేశ్ మామాజీ

### -బండితో కలిసి కరీంనగర్ స్పెషల్ సర్వపిండిని ఆరగించిన చౌహాన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో పాల్గొనేందకు కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు సాయంత్రం మానకొండురు నియోజకవర్గంలోని కొంద పలక ఎంపీటీసీ, బీజేపీ కార్యకర్త గుర్రాల వెంకటరెడ్డి నివాసానికి వచ్చారు.పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ తో కలిసి వెంకట రెడ్డి కుటుంబ సభ్యులను కలుసుకున్నారు. కుటుంబ సభ్యుల పరిస్థితిపై ఆరా తీశారు. వారితో కలిసి టీ తాగారు. కరీంనగర్ స్పెషల్ అయిన సర్వపిండిని బండి సంజయ్ తో కలిసి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆరగించారు. సర్వపిండి చ్చాలా బాగుందంటూ మెచ్చుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగారు. శివరాజ్ సింగ్ చౌహాన్ రాకను పురస్కరించుకుని పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు తరలివచ్చి బీజేపీ జిందాబాద్, నరేంద్రమోదీ, కిషన్ రెడ్డి, బండి సంజయ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలిచ్చారు.

## టిఎస్ సెట్ పరీక్షలో అర్హత సాధించిన శ్రీ చైతన్య అధ్యాపకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణం మంకమ్మతోట లోని శ్రీ చైతన్య డిగ్రీ, పి.జీ. కళాశాలకు చెందిన ముగ్గురు అధ్యాపకులు, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన టి. ఎస్. సెట్ పరీక్షలో అర్హత సాదించారని కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమర్ధ వంతమైన భోదన అనేది నిరంతర అభ్యసన ద్వారా మాత్రమే సాధ్యమని, ఆ దిశగా కృషి చేస్తున్న తమ కళాశాల అధ్యాపకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా ఎల్ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్. కృష్ణరెడ్డి కంప్యూటర్ శాస్త విభాగంలో, జంతు శాస్త్ర విభాగధిపతి జి.యాకాంబ్రం జీవశాస్త్రం లో, తెలుగు అధ్యాపకుడు కె.వెంకటేష్ తెలుగు భాష విభాగంలో అర్హత సాదించారని తెలిపారు.

## మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిని కలిసిన బీజేపి నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మానకొండూరు నియోజకవర్గం లోని కొండపలకల గ్రామంలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ని కలిసిన బిజెపి రాష్ట్ర నాయకులుసొల్లు అజయ్ వర్మ ,డాక్టర్ పుల్లెల పవన్ కుమార్, మీడియా ఇన్చార్జ్ కటకం లోకేష్ లుమర్యాదపూర్వకంగా కలవడం జరిగింది..



## 3వ సౌత్ జోన్ షూటింగ్బాల్ ఛాంపియన్షిప్లకు ఎంపికైన అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనానెక్ట్స్, విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 3వ సౌత్ జోన్ షూటింగా బాల్ చాంపియన్ షిప్ కు మహబూబాబాద్ జిల్లాలో నిర్వహింపబడిన రాష్ట్ర స్థాయి షూటింగ్బాల్ ఎంపిక పోటీల్లో పాఠశాలకు చెందిన సిహెచ్.అషిష్, 9వ తరగతి, శ్రీనాయన్ బాలాజీ, 9వ తరగతి , వి.సాత్విక, 10వ తరగతి ఉత్తమ ప్రదర్శన కనబర్చడమే కాకుండా ఈ నెలలో విజయవాడలో నిర్వహింపబడే 3వ సౌత్ జోన్ షూటింగ్బాల్ పోటీలకు ఎంపికైనారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.